దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి, ఆగస్టు24: గోదావరిఖనిలోని ప్రభుత్వ వైద్య కళాశాల (సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్)లో రికార్డు అసిస్టెంట్ ఉద్యోగానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వారధి సొసైటీ మెంబర్ సెక్రటరీ గాదె ఆంజనేయులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లా నివాసులై ఉండి, ఏదేని ప్రభుత్వ గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష పాసై ఉండాలని, ప్రభుత్వ గుర్తింపు పొందిన యూనివర్సిటీలో డిప్లొమా ఉత్తీర్ణత పొంది, మెడికల్ రికార్డుల నిర్వహణలో అనుభవమున్న అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. పెద్దపల్లి కలెక్టరేట్‌లో జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయ ఆవరణలోని వారధి సొసైటీ కార్యాలయంలో ఈనెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

విద్యార్థులకు అభినందన

ప్రశంసా పత్రం అందజేస్తున్న దాసరి

పెద్దపల్లి కమాన్, ఆగస్టు 24 : ఇటీవల సికింద్రాబాద్‌లో జరిగిన క్రీడల్లో ప్రతిభ చూపిన ట్రినిటీ విద్యార్థులను మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అభినందించారు. వంద మీటర్ల పరుగు పందెంలో బీ సాత్విక్, జావెలిన్ త్రోలో బీ రవితేజ పతకాలు సాధించారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరికి మనోహర్ రెడ్డి ప్రశంసపత్రాలు అందజేశారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB.No.38 of 2023
Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited Karimnagar Branch ...Disputant
AND
Bandari Santhosh & Others ...Opponents
NOTICE
To,
Opponent No.2. Velpuri Naveen Rao, S/o.Thirupathi Rao, Sr.Asst., Spl.Dy. Collector, LA Unit, SCCL, Godavarikhani, Dist: Peddapalli. Q.No.B-15, Vittal Nagar, Godavarikhani, Dist: Peddapalli.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above dispute is posted on **25 SEP 2024** for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE

★కలింనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్ముబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

CHANGE OF NAME & DATE OF BIRTH
I, **T. AJAY S/o. RAMSINGH** R/o. 3-1-36, Auto Nagar, Sircilla, TG, I have changed my Name from T. AJAY S/o. RAM SINGH To **TAKUR AJAY SINGH S/o. TAKUR RAM SINGH.** And my Date of Birth as per SSC Records 06-01-1988, I have changed my Date of Birth from **06-01-1988 to 20-01-1987** As per my Aadhar Card & Pan Card.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

వైద్యసేవలు మరింత మెరుగు పడాలి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ఖని ప్రభుత్వ దవాఖాన అభివృద్ధి కమిటీ సమావేశం

ఫర్టిలైజర్ సిటీ : మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 24: గోదావరిఖనిలోని రామగుండం జనరల్ దవాఖానలో వైద్య సేవలు మెరుగుపడాలని, పారిశుధ్య నిర్వహణకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. శనివారం దవాఖాన అభివృద్ధి కమిటీ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీలతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. రామగుండం వైద్య కళాశాల ఏర్పాటు, జనరల్ దవాఖాన ద్వారా ప్రజలకు అందిస్తున్న స్పెషాలిటీ వైద్యసేవలు, ప్రస్తుత దవాఖానకు ఉన్న అవసరాల అంశాలపై సూపరింటెండెంట్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దవాఖానలో అవసరమైన మౌలిక వసతులు కల్పన, లాజిస్టిక్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా వైద్యులు, స్టాఫ్ నర్సులు, సిబ్బంది పని చేయాలని కలెక్టర్ సూచించారు. పారిశుధ్యంలో గణనీయమైన మార్పురాని పక్షంలో కాంట్రాక్టర్‌ను కూడ రద్దు చేయాలని కలెక్టర్ సూచించారు. దవాఖానలో ఆర్ఎంఓలకు ప్రత్యేక నిధులను కేటాయించాలని కలెక్టర్ తెలిపారు.వైద్య కళాశాలలో ర్యాగింగ్ జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. మెడికల్ కళాశాలకు అనుసంధానంగా నిర్మిస్తున్న 355 పడకల దవాఖాన నిర్మాణ భవనం సకాలంలో పూర్తి చేయాలని, వచ్చే జూలై నాటికి దవాఖాన భవన నిర్మాణ పనులు పూర్తయేఉ్యా విధంగా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ దవాఖానను సందర్శించారు. ఆపరేషన్ థియేటర్, లేబర్ రూమ్ విస్తరణ, పేమెంట్ రూంల విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. సూపరింటెండెంట్ దయాల్ సింగ్, ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

నాణ్యతలో రాజీ పడొద్దు..

కోల్‌సిటీ, ఆగస్టు 24: రామగుండం నగర పాలక సంస్థలో ఇటీవల మంజూరు చేసిన డ్రైయిన్ల నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలని, ఎక్కడా రాజీ పడొద్దని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. గోదావరిఖనిలోని మార్కండేయ కాలనీ, కూరగాయల మార్కెట్ వద్ద డ్రైయిన్ల నిర్మాణ ప్రాంతాలను శనివారం అదనపు కలెక్టర్ అరుణ శ్రీతో కలిసి పరిశీలించారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో గ్రౌండ్ చేసి వాటిని సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకవచ్చే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. పనుల్లో నాణ్యతకు తిలోదకాలు ఇస్తే కాంట్రాక్టర్లపై వెంటనే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నగర పాలక సంస్థ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్, ఎస్ఈ శివానంద్, ఈఈ రామన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సకాలంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

పెద్దపల్లి, ఆగస్టు24: జిల్లాలో వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకని రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, రోడ్లు భవనాలు, టీఎస్ ఎంఐడీసీ శాఖల కింద చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో వివిధ ఇంజినీరింగ్ శాఖల ద్వారా మంజూరు చేసిన అభివృద్ధి పనులు, వాటి ప్రస్తుత స్థితిగతులు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన 20 ఆరోగ్య కేంద్రాల భవనాల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేసి వాటికి సంబంధించిన బిల్లులు పూర్తి స్థాయిలో చెల్లించేలా చూడాలన్నారు. నియోజకవర్గం అభివృద్ధి నిధులు, ప్రత్యేక అభివృద్ధి నిధులు డీఎంఎఫ్‌టీ కింద చేపట్టిన రోడ్లు, డ్రైన్లు, భవనాలు నిర్మాణ పనులు పూర్తిచేయాలని సూచించారు. జిల్లాలోని పది కేబీబీవీలు, ఇతర ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లోని మరమ్మతు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్, డీఎంహెచ్‌వో డాక్టర్ కే ప్రమోద్ కుమార్, పంచాయతీ రాజ్ ఈఈ గిరిశ్ బాబు, ఆర్ అండ్ బీ ఈఈ భావ్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

దురలవాట్లతో భవిష్యత్ అంధకారం

- గోదావరిఖని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టీ శ్రీనివాసరావు

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 24: విద్యార్థులు దురలవాట్లకు లోనైతే భవిష్యత్ అంధకారమవుతుందని గోదావరిఖని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టీ శ్రీనివాసరావు అన్నారు. శాంతినగర్‌లోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు శ్రమించాలన్నారు. ఇక్కడ కళాశాల ప్రిన్సిపాల్ ఎండీ సిరాజ్‌బేగ్, సోషల్ వలంటీర్ ఎం శంకర్, న్యాయవాదులు భూమయ్య, షానవాజ్ ఖాన్, విద్యార్థులు, లీగల్ వలంటీర్లు ఉన్నారు.

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

సెప్టెంబర్ 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని గోదావరిఖని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టీ శ్రీనివాసరావు అన్నారు. గోదావరిఖని అదనపు జిల్లా న్యాయస్థానంలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్ సన్నాహక సదస్సులో ఆయన మాట్లాడారు. లోక్ అదాలత్‌లతోనే సత్వర న్యాయం సాధ్యపడుతుందన్నారు. ఇరు పార్టీలు రాజీ కుదుర్చుకున్నా, ఒకరు గెలిచి, మరొకరు ఓడినట్టు కాదన్నారు. ఇక్కడ గోదావరిఖని సబ్ జడ్జి శ్రీనివాసులు, మున్సిఫ్ మేజిస్ట్రేట్‌లు ఎన్ మంజుల వెంకటేశ్ దుర్వ, ఏసీపీ ఎం రమేష్, సీఐలు ఇంద్రసేనారెడ్డి, ప్రవీణ్‌కుమార్, ప్రసాదరావు, బీ రాజుగౌడ్, ఎస్ ఐలు, కోర్టు డ్యూటీ ఆఫీసర్లు ఉన్నారు.

కాలరీ మేనేజర్‌కు ఘన సన్మానం

గోదావరిఖని, ఆగస్టు 24: జీడీకే 2 ఇంక్లైన్ కాలరీ మేనేజర్ జే తిరుపతి ఆర్‌కే 7గనికి బదిలీ కాగా శనివారం ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్, అధికారులు సన్మానించారు. ఎస్ఓటు జీఎం రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ దాసరి వెంకటేశ్వర్‌రావు, సేఫ్టీ అధికారి బైద్య, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆపదలో అండగా బాల్య స్నేహితులు

జ్యోతినగర్(రామగుండం), ఆగస్టు 24: తమ మిత్రుడు అనారోగ్యంతో ఆపదలో ఉండగా, బాల్య స్నేహితులు అండగా నిలిచారు. ఆర్థిక సాయం అందించి ఆదర్శంగా నిలిచారు. రామగుండంలోని జడ్పీహెచ్ఎస్‌లో 1986-87 బ్యాచ్ పదోతరగతి విద్యార్థి మోత్కురి నాగేందర్(సొన్నాయిల)కి అనారోగ్యంతో బాధపడుతున్నారు. స్నేహితులు వైద్య సాయం కోసం ఆస్ట్రేలియా నుంచి వచ్చిన స్నేహితుడు రాజబాబు రూ. 10వేలు, క్వింటాల్ బియ్యం, మరో స్నేహితుడు కందుల పోచం రూ. 2వేలు, డీ శ్రీనివాస్ రూ. 25కిలోల బియ్యం అందజేశారు. లింగాపూర్‌లోని అతని ఇంటికి వెళ్లి పరామర్శించి సాయం అందించారు. అంతకుముందు వారం క్రితం లింగాపూర్‌లో క్యాన్సర్ బారిన పడిన గుండు కనకయ్యకు బాల్య స్నేహితులందరూ కలిసి రూ. 1, 03,100 సాయం అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఇక్కడ స్నేహితులు తూళ్ల రాజనర్సయ్య, కత్తెరమల్ల రమేశ్, కందుల సత్యనారాయణ, రాపోలు రవీందర్‌రావు, సాదుల రమేశ్, పానిగంటి సత్యనారాయణ, హఫీజ్, ఆర్మనపల్లి రాజయ్య, ఐతె సత్యనారాయణ, అబ్దుల్ తఖీ, భూమేశ్, సారయ్య, ఉప్పల్‌రావ్, వెంకటేశ్, శ్రీరాములు, గట్టయ్య ఉన్నారు.

విశాక ట్రస్ట్ సాయం

ధర్మారం,ఆగస్టు24: గోపాల్ రావుపేటకు చెందిన రేండ్ల రాజశేఖర్ మతి స్థిమితం కోల్పోయి రాజస్థాన్‌లోని ఓ అనాథాశ్రమానికి చేరాడు. అక్కడి నుంచి స్వగ్రామం రప్పించేందుకు విశాక చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. రేండ్ల లక్ష్మి-రాజయ్య దంపతులకు ఇద్దరు కొడుకులు. చిన్న కుమారుడు రాజశేఖర్‌కు మతి స్థిమితం సరిగ్గా లేదు. 14 నెలల క్రితం ఇంటి నుండిచి మంచిర్యాల వెళ్లి అక్కడ నుంచి రైలులో రాజస్థాన్‌కు చేరుకున్నాడు. అక్కడి అప్నాఘర్ ఆశ్రమ నిర్వాహకులు చేరదీశారు. రాజశేఖర్ ప్రస్తుతం మామూలు స్థితికి రావటంతో ఇటీవల తన వివరాలను ఆశ్రమ నిర్వాహకులకు చెప్పాడు. మాజీ సర్పంచ్ జనగామ అంజయ్యకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. తమ కొడుకును స్వగ్రామం తీసుకు రావటానికి దారి ఖర్చులకు కూడా డబ్బులు లేని దీన స్థితిలో ఉన్నారు. అంజయ్య ఈ విషయాన్ని విశాక ట్రస్ట్ చైర్మన్‌కు విన్నవించగా ఆయన స్పందించారు. శనివారం మాజీ సర్పంచ్ అంజయ్య, ట్రస్ట్ సభ్యులు రాజశేఖర్ కుటుంబ సభ్యులకు అందించగా కృతజ్ఞతలు తెలిపారు.

అంత్యక్రియలకు సాయం

ధర్మారం,ఆగస్టు24: బొమ్మారెడ్డిపల్లికి చెందిన పార్నంది సంపత్ (19) మృతి చెందగా అంత్యక్రియలకు కొత్తూరు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్ తన ఫౌండేషన్ ద్వారా సాయం అందించారు. సంపత్‌కు చిన్నప్పటి నుంచే గుండెలో రంధ్రం ఉన్నది. ఆరోగ్య పరిస్థితి క్షీణించి శనివారం తెల్లవారు జామున చనిపోయాడు. అంత్యక్రియలు జరిపించలేని దీన స్థితితో ఉండడంతో ఎన్ఆర్ఐ దామోదర్‌కు స్థానికులు పరిస్థితిని వివరించారు. శనివారం ఫౌండేన్ ఇన్‌చార్జి వేల్పుల నాగరాజు అధ్వర్యంలో బాధిత కుటుంబానికి సాయం అందించారు. మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి,మాజీ ఎంపీటీసీ గాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ తిరుపతి ఉన్నారు.

28న జీఎం కార్యాలయాల ఎదుట ధర్నా

యైటింక్లయిన్ కాలనీ, ఆగస్టు 24: ఈనెల 28న సీఐటీయూ ఆధ్వర్యంలో జీఎం కార్యాలయాల ముందు చేపట్టనున్న ధర్నాకు కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జిల్లా నాయకుడు ఉల్లి మొగిలి కోరారు. శనివారం ఆర్జీ-2 ఏరియా వర్క్‌షాపులో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థను ప్రైవేట్ పరం చేయడానికి కుట్ర జరుగుతుందని ఆరోపించారు. ఆదిలోనే ఆ కుట్రలను తిప్పికొట్టాలన్నారు. ఎస్.వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు వినేష్, ప్రసాద్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీలోకి 2ఏ ఇంక్లైన్ కార్మికులు

గోదావరిఖని, ఆగస్టు 24: ఆర్జీ-1 పరిధి జీడీకే2ఏ ఇంక్లైన్‌కు చెందిన పలువురు ఉద్యోగులు, కార్మికులు ఏఐటీయూసీ యూనియన్‌లో చేరారు. ఈ మేరకు శనివారం గని ఆవరణలో జరిగిన సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఉప ప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం వారికి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ నాగేంద్రకుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు ఎంఏ గౌస్, రంగు శ్రీనివాస్ ఉన్నారు.

వేతనాలు వెంటనే విడుదల చేయాలి

మంథని, ఆగస్టు 24: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా పంచాయతీ కార్మికుల బకాయిలు ఇవ్వడం లేదని, వెంటనే వేతనాలను విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు. మంథనిలో సీఐటీయూ మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఎన్నికల ముందు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు. వేతనాలు ఇవ్వకుంటే కార్మికులను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు బావు రవి, చిప్పకుర్తి చందు, ఎడ్లపల్లి రాజయ్య, శ్రావణ్, రాజయ్య, శంకర్, కొమురయ్య పాల్గొన్నారు.

పాఠశాలల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

ధర్మారం: ధర్మారంలోని సాయి మణికంఠ స్కూల్ లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారులు

పెద్దపల్లి కమాన్/ పెద్దపల్లిరూరల్/ ధర్మారం/ సుల్తానాబాద్ రూరల్/ జూలపల్లి/ఎలిగేడు/ పాలకుర్తి/ ఫర్టిలైజర్ సిటీ /మంథని/రామగిరి, ఆగస్టు 24 : జిల్లాలోని పలు పాఠశాలల్లో శనివారం ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. శ్రీకృష్ణ భగవానుని కి ప్రత్యేక పూజలు చేశారు. ఉట్టి కొట్టే వేడుకలు జరిపారు. చిన్నారులు ఉత్సాహంగా ఉట్టి కొట్టారు. గోపికాకృష్ణుల వేషధారణతో ఆకట్టుకున్నారు. పెద్దపల్లిలోని ట్రినిటీ ప్రైమరీ స్కూల్‌లో విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి వేడుకలను ప్రారంభించారు. మహాభారతం మానవ విలువలను తెలిపే మహా కావ్యమన్నారు. శ్రీకృష్ణుడు బోధనలను ఆచరించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు. కాసులపల్లిలోని ట్రినిటీ పాఠశాలలో వేడుకలు జరిపారు. విద్యార్థులు శ్రీ కృష్ణుడు గోపికల వేషధారణలతో ఉట్టి కొట్టారు. హెచ్ఎం అడుప బాపురెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ధర్మారంలోని సాయి మణికంఠ మోడ్రన్ ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ జైన సురేష్ కుమార్, ఎండీ జైన రమాదేవి ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. చిన్నారులు ఉట్టి కొట్టే వేడుకలు ఆకట్టుకున్నాయి. సుల్తానాబాద్‌లోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో దశావతారాల ప్రదర్శన ఆకట్టుకున్నది. రాధాకృష్ణులుగా చిన్నారులు సందడి చేశారు. చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ పాల్గొన్నారు. జూలపల్లిలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, న్యూ బ్రిలియంట్ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాలల్లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఉట్టి వేడుకల్లో పాల్గొన్న చిన్నారులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేసి అభినందించారు. ఇక్కడ హెచ్ఎంలు లక్ష్మణ్, సరస్వతి, కొండ సత్యం పాల్గొన్నారు. ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఇక్కడ హెచ్ఎంలు నరేంద్రచారి, సంతోష్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు,ఉపాధ్యాయులు స్రవంతి, శ్రీలత, సంధ్య, రమ, పద్మ, భారతి, అమరేందర్‌రెడ్డి, శ్రీనివాస్, బాలకృష్ణ, మూర్తి, వెంకటేశ్వర్లు, కుమారస్వామి పాల్గొన్నారు. పాలకుర్తి మండలం జీడీనగర్ యూనివర్స ల్ పాఠశాల, బసంత్‌నగర్ ఐఎంఎస్ పాఠశాల, ఆలీవర్, తక్కళ్లపల్లి జేమ్స్ మోడల్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించారు. గోదావరిఖనిలోని కృష్ణవేణి విద్యా సంస్థల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు మంజుల, శ్రీని వాసరెడ్డి, విద్యార్థులు ఉన్నారు. మంథనిలోని కాక తీయ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ ప్రదీప్‌రెడ్డి శ్రీకృష్ణాష్టమి వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు కిరణ్‌రెడ్డి, శ్రావణ్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు. సెంటి నరీ కాలనీ లోని ప్రగతి పాఠశాలలో ఉట్టి కొట్టె వేడుకలు ఉత్సాహంగా సాగాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ కేశవరెడ్డి, రాము, విద్యార్థులు పాల్గొన్నారు.

మంథని :కాకతీయ పాఠశాలలో వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు

పెద్దపల్లి కమాన్ : ఉట్టి వేడుకలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

పెద్దపల్లి రూరల్ : గోపికాకృష్ణుల వేషధారణలో చిన్నారులు

గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ఓదెల, ఆగస్టు 24: గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నట్లు ఎమ్మెల్యే విజయరమణారావు తెలిపారు. పిట్టల ఎల్లయ్యపల్లె నుంచి గుండ్లపల్లి వరకు చేపట్టిన గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పిట్టల రవికుమార్, నాయకులు బైరి రవిగౌడ్, గుండేటి ఐలయ్య యాదవ్, చొప్పరి రాజయ్య, కందుల సదాశివ్, బాపు రావు తదితరులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

పెద్దపల్లి టౌన్, ఆగస్టు 21: ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రూ. 2లక్షల రుణామాఫీ చేయాలని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. పెద్దపల్లిలోని ఆయన నివాసంలో శనివారం విలేకరుల తో మాట్లాడారు. రైతు రుణమాఫీపై మంత్రులు పొంతనలేని ప్రకటనలతో అయోమయానికి గురి చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, వాటిని అమలు చేయలేక తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నదని మండిపడ్డారు. గత ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధును కొనసాగిస్తారా లేదా అని ప్రశ్నించారు. ఇక్కడ బీజేపీ నాయకులు కన్నం అంజయ్య, ఠాకూర్ రాంసింగ్, శిలివేరు ఓదెలు, పెల్ల సదానందనం, పర్శ సమ్మయ్య, వెల్లంపల్లి శ్రీనివాసరావు, జంగ చక్రధర్‌రెడ్డి ఉన్నారు.

లాభాల వాటా, సొంతింటి కల నెరవేర్చాలి

రామగిరి, ఆగస్టు 24: సింగరేణి కార్మికులకు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న 35 శాతం లాభాల వాటా, కార్మికుల సొంతింటి కల, పెర్క్స్ మీద ఇన్‌కం టాక్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏఎల్‌పీ గనిపై కార్మికుల సంతకాలతో కూడిన వినతి పత్రంను గని మేనేజర్‌కు అందజేశారు. బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ ఆపాలనీ, కార్మికులకు ప్రభుత్వం బాకీ పడిన రూ.30వేల కోట్లను వెంటనే కంపెనీకి చెల్లించాలనీ, సీఎంపీఎఫ్ అవకతవకలను సరి చేయాలనీ, మారు పేర్ల మార్పిడి, తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దొమ్మటి కొమురయ్య, దేవర రవికుమార్, వేణుగోపాల్, సుధాకర్, పాషా, దుర్గా ప్రసాద్, తిరుపతి, సురేందర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

మండల విద్యావనరుల కేంద్రం ప్రారంభం

పాలకుర్తి : ఎమ్మార్సీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

పాలకుర్తి, ఆగస్టు 24: బసంత్‌నగర్‌లో నిర్మించిన మండల విద్యావనరుల కేంద్రాన్ని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ శనివారం ప్రారంభించారు. అనంతరం పుట్నూర్‌లో కేజీబీవీ ప్రహరీ, సిమెంట్ రోడ్డుకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మక్కాన్‌సింగ్ సేవాసమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్, జిల్లా పరీక్షల విభాగం అధికారి హన్మంతు, ఎంపీడీవో శశికళ, ఎంఈవో రాజయ్య, ప్రధానోపాధ్య